నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
గురువారం 23 జనవరి 2025 పేజీలు 8

## ఎయిర్‌పోర్టు స్థలాన్ని పరిశీలించిన కేంద్ర బృందం



త్వరలోనే ఎయిర్ పోర్ట్‌ను నిర్మిస్తాం: ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ వెల్లడి

8 లో...



## మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మొక్కజొన్న లో సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని భట్టిప్రోలు మండల వ్యవసాయ అధికారి కే లక్ష్మీ ప్రసన్న అన్నారు.బుధవారం మండలంలోనిపెదలంక,వెల్లటూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయాధికారి మొక్కజొన్న పొలాలను సందర్శించి పరిశీలించి మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో కాండం తొలుచు పురుగు ఉనికిని గమనించడం జరిగిందన్నారు. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3 గుళికలు ఎకరానికి 4 కిలోలు చప్పున మొవ్వ సుడులలో వేయాలని రైతులకు సూచించారు.మొక్కజొన్న పైరుకు పొటాష్ వాడకం యొక్క ప్రయోజనాలను రైతులకి వివరించారు. ఈ కార్యక్రమంలో వెల్లటూరు,పెదలంక గ్రామ ఉద్యాన వన సహాయకులు,రైతులు, పాల్గొన్నారు.

## గాయపడిన మహిళకు ఆర్థిక సహాయం అందజేత



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని కూచిన పూడి పంచాయితీ పరిధిలో లాకుల వద్ద బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కూచినపూడి దున్నవారిపాలెం కు చెందిన జుజ్జవ రపు రమ్య జ్యోతి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఈఘట నలో రమ్య జ్యోతి కి గాయాలయ్యాయి క్షతగాత్రురాలని మె రుగైన వైద్యం కొరకు గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అందిన సమాచారం మేరకు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు చికి త్స పొందుతున్న రమ్య జ్యోతిని పరామర్శించి ఆర్థిక సహా యం అందించిన నియోజకవర్గ తెలుగు యువత అధ్య క్షుడు కొలసాని రాము, టిడిపి నాయ కులు నల్లపాటి ఎల్లయ్య, కొలసాని శివ, నాగేశ్వరరావు, ఆరాజ అర్జున్ ఉన్నారు.

## అంతర్ కళాశాలల బాల్ బ్యాడ్మింటన్ (మెన్) పోటీలు



నగరం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన నగరం శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో ఈ నెల 24-25 తేదీల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల బాల్ బ్యాడ్మింటన్ (మెన్) పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి, ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణలు తెలిపారు. ఈ పోటీల్లో గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లోని ఆయా కళాశాలల క్రీడాకారులు సుమారు 150 మంది పాల్గొంటున్నట్లు వారు చెప్పారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్:జిల్లా మలేరియాణ వాది కారి డాక్టర్ గోపినాథ్ ఐలవరం గ్రామంను బుధవారం సందర్శించి,జాతీయ మలేరియా నివారణ. కార్య క్రమా లను సమిక్షించారు. బోదకాలు వ్యాప్తి ఎక్కువగా వుండుట గమనించి,దానిని నివారించటానికి చేయవలసిన కార్యక్రమాలు. గ్రామములోని కాలవలలో పూడిక తీత.మరియు పేడ కుప్పలు ఎత్తివేయవలసిన అవసరం గురించి గ్రామ పంచాయితి కార్యదర్శి యమ్.విశ్వర రావుతో వివరంగా చర్చించారు. ఈ కార్యక్ర మంలో, డీపీఎంవో, పీహెచ్ సి,సిహెచ్ఓ ఎంపీహె చ్యస్(ఎం), ఏఎన్ఎంలు,ఆషాలు పాల్గొన్నారు.

# ప్రగతిని చాటి చెప్పేలా గణతంత్ర వేడుకలు నిర్వహించాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రగతిని చాటి చెప్పేలా జాతీయ పండుగను అధికారులు ఘనంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. గణతంత్ర దినోత్సవం నిర్వహణపై జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా స్టాల్స్ ప్రదర్శించాలన్నారు.18 స్టాల్స్ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ప్రగతిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. కనీసం 12 శకటాలు ఏర్పాటు చేయాలన్నారు. గణతంత్ర దినోత్సవం నిర్వహించే పోలీస్ కవాతు మైదానాన్ని సుందరంగా తీర్చిది ద్దాలన్నారు. జాతీయ పండుగ ఘనంగా నిర్వహించడానికి అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని పలు సూచనలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అతిధులను అలరించేలా ఉండాలన్నారు. అతిధులు, అధికారుల గ్యాల రీ పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. బ్యారికేడ్లు ఏర్పా టుతో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలకు తాగు నీరు అందుబాటులో ఉంచాలన్నారు. వరద విపత్తు సమ యంలో కష్టపడి పనిచేసిన అధికారులు, ఉద్యోగులకు అవార్డుల ప్రదానం జరుగుతుందన్నారు. ఇందుకోసం అన్ని శాఖలలో ఉద్యోగులను గుర్తించి వారి పేర్లను 23వ తేదీ సాయంత్రంలోగా కలెక్టరేట్ కు పంపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డీవో పి గ్లోరియా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం



బాపట్ల, మేజర్‌న్యూస్: బిజెపి బాపట్ల పట్టణ యువ మోర్చా బాపట్ల అధ్యక్షుడు నాళం నరేష్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ కి పాలాభిషేకం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో నాళం నరేష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ రైల్వే జోన్ కేటాయించి నిధులు ఇచ్చినందుకు, విశాఖ స్టీల్ ప్లాంట్ కు 11000వేల కోట్లు పైగా నిధులు ఇచ్చినందుకు, పోలవరం ప్రాజెక్టుకి నిధులు కేటాయించినందుకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లక్షల కోట్లు నిధులు మంజూరు చేయడం. అలాగే రైతులకు పెట్టుబడి సాయం 6000 నుండి 10,000 వేలకి పెంచినందున, కొత్తగా హెలికాప్టర్ ఫ్యాక్టరీలు నాలుగు రాష్ట్రాల్లో కేటాయించి నందున అందులో మన రాష్ట్రం కూడా ఉండటం హర్షనీయం. నరేంద్ర మోడీ ప్రధానిగా మన దేశాన్ని ఐదు ఆర్థిక వ్యవస్థలగా నిలబెట్టినందున మరియొక 10 సంవత్సరములు ప్రధానిగా కొనసాగిస్తే భారతదేశాన్ని ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలబెడతారనీ అన్నారు. మామిడి రమేష్, బొమ్మిశెట్టి ప్రసాద్, ఇమ్మడిశెట్టి రాము, జొన్నకూటి శ్రీనివాస్, కొండ సూర్య, కర్నేటి మోహన్, ఆలపాటి బాలాజీ, బొర్రంశెట్టి సుజిత్, రావురి ప్రవీణ్, అన్నం మాధవ్, గుంటూరు శ్యామ్, గుగ్గిలం శ్రీనివాస్ రావు, బ్రహ్మభట్ల బాబు నాగేంద్రం, గుండ్రెడ్డి శ్రీహరి, తురక గోపి, నరాల శెట్టి శ్రీనివాస్, గవిని దుర్గాప్రసాద్, నర్రా ఏడుకొండలు, యలవల దుర్గాప్రసాదు, మోటుమర్రి విజయ్, తణికమళ్ళ నాగేంద్ర ప్రసాద్, జనసేన పార్టీ కామిశెట్టి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# దొంతు ప్రభావతికి సాహితీ, కళాసేవ అవార్డు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వరల్డ్ రైటర్స్ ఫోరం,వరల్డ్ పోయెట్రీ అకాడమీ,తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, అంతర్జాతీయ సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారాలకు బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు గ్రామానికి చెందిన సాహితీ వేత్త, నంది అవార్డు గ్రహీత దొంతు ప్రభావతి సాహితీ,కళా సేవా అవార్డు ప్రదానం చేయడం జరిగింది. జనవరి 21వ తేదీ మంగళవారం విజయవాడలో తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారం ఆమె అందుకున్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, శ్రీశ్రీ కళా వేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి తదితరులు ప్రభావతిని అభినందిస్తూ తెలుగు భాషాభివృద్ధికి, సాహితీ,కళా,సేవా రంగాలకు చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేసారు. దొంతు ప్రభావతి మునుముందు మరెన్నో ఉన్నత పురస్కారాలు పొందాలని పలువురు పురప్రముఖులు, భాషా సాహితీవేత్తలు, అభినందనలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు.

# పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉమ్మారెడ్డిపల్లి గ్రామంలో పశువైద్య అధికారి డా.డి.విష్ణు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పశువైద్య శిబిరంలో లేగ దూడలకు, పశువులకు, గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు తాపించడం జరిగింది. గర్భకోశ వ్యాధులు కలిగిన పశువుల్ని గుర్తించి వాటికి చికిత్స అందించారు. రైతులకు, సన్నజీవాల కాపారులకి లాభసాటి పశువులు, జీవాల పెంపకం గురించి వివరించి తీసుకోవలసిన జాగ్రత్తలు,మెలకువలు మరియు శాస్త్రీయ యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది. అలానే పశువులకు మరియు జీవాలకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవడం వల్ల లాభాలు టీకా ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విఏ బి.త్రినాథ్ రెడ్డి, ఎహెచ్ఎ గోలమారి పుణ్యవతి, గ్రామ రైతులు తాడి చలమా రెడ్డి, తాడి అంజిరెడ్డి, ఉమ్మారెడ్డి కొండారెడ్డి, రైతులు, సన్నజీవల పెంపకదారులు పాల్గొన్నారు.

# ఐదు లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నాటు సారా కాస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు నిజాం పట్నం మండలం దిండి పంచాయితీ పరిధి అదబల గ్రామంలో బుధవారం నగరం ప్రొబిషన్ మరియు ఎక్సైంజ్ సీఐ మార్టూరి శ్రీరాం ప్రసాద్ తన సిబ్బందితో ఘస్తీ తిరుగుతుండగా పాల రేవు బ్రిడ్జి సమీపంలో ఒక మహిళ ప్లాస్టిక్ క్యాన్ పట్టుకొని అనుమానాస్పదంగా కనిపించడంతో అనుమానం వచ్చి ఆమెను విచారించగా ఆమె దగ్గర ఉన్న ఐదు లీటర్ల నాటుసారఖ్యానును స్వాధీనపరచుకొని ఆమెన అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ దాడులలో కానిస్టేబుల్స్ కే. త్రివేణి, కే. శ్రీనివాసరెడ్డి, కే మధుసూదన్ రావు, పి. శ్రీనివాస రెడ్డి, కే .వెంకటరమణ రావు, స్టేషన్ డ్రైవర్ పాల్గొన్నారు.

## బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టకు ఏడాది పూర్తి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పాత బస్టాండ్ వెంకటేశ్వరస్వామి గుడిలో అయోధ్య లో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరిగి బుధవారం కి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా బండ్రెడ్డి రజని మహిళలకు పండు తాంబూలం తో చీర జాకెట్ అందించటం జరిగింది. అలాగే సాయంత్రం హిందూ బందువులు అందరూ తమ ఇళ్లలో దీపాలు వెలిగించి రామ నామ స్మరణ చేయాలి అని చెప్పి శ్రీరామ తారక మంత్రం జపించారు.

## ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: గోకరాజు నల్లిబోయిన వారి పాలెం గ్రామ ంలో పశు వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాధవరావు, శ్రీధర్ వర్మ రాజు, నారాయణరాజు, పశు ఆరోగ్య వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ శిబిరంలో సుమారు 60 పశువులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వాటికి ఉచితంగా మందులు అందజేశారు. శిబిరంలో గర్భకోశ వ్యాధులకు చికిత్స చిన్న జీవులు, సన్న జీవులకు ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్, పశు వైద్య సహాయకులు పి.నాగరాజు,ఎల్ ఎస్ ఏ బి. రవికుమార్, అటెండర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వరికూటి అశోక్‌బాబుకు అభినందనల వెల్లువ



భట్టిప్రాలు,మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు కు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల మనిషి ప్రజల నాయకుడు అని తెలుసుకుని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా ప్రకటించడం జరిగినదని భట్టిప్రోలు ఎం పి పి అన్నారు. నియోజకవర్గ నాయకులు అభిమానులు కార్యకర్తలతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పెదపులేరు గ్రామం నుండి ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 30 మంది కార్యకర్తలు నాయకులతో వెళ్లి ఆయనకు శాలువాలు కప్పి పుష్ప గుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.వారిలో పెదపులివరు గ్రామ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వి చిన్నారి, బేతాళ వరకుమార్,జే పండు,స్ వి మధు,డి మధు,పి వరప్రసాద్,ఎన్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## కోటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి స్వామి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కనపర్తి కోటేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెంచారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి బుధవారం కోటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించారు. కోటేశ్వరావు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరం విశేషం అన్నారు కోటేశ్వర కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండదండలు ఉంటాయని మంత్రి భరోసా కల్పించారు. మంత్రి వెంట మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, నందనవనం గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు కోనూరి సుబ్బారావు పాల్గొన్నారు.

## కొండపిలో తూనికలు కొలతల శాఖ అధికారుల దాడులు



కొండేపి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొండేపిలోని కామేపల్లి రోడ్డులో రెండు కిరాణా షాపులపై బుధవారం సాయంత్రం ఒంగోలు తూనికల కొలతల శాఖ అధికారి అనిల్ తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు. కామేపల్లి రోడ్డులో గల కిరాణా షాపులలో కాటాలు రెన్యువల్ చేయని కారణంగా రెండు షాపులపై కేసు నమోదు చేశారు. అదేవిధంగా మెయిన్ రోడ్లో గల రెండు రైస్ షాపులపై రైస్ బ్యాగ్ పై డిక్లరేషన్ లేని కారణం చేత రెండు షాపుల మీద కేసులు నమోదు, కాటాతో వ్యాపారం చేసే ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెన్యువల్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. అదేవిధంగా ప్రతి వస్తువుపై ఎవరు తయారు చేశారు, ఎప్పుడు తయారు చేశారు, ఎక్కడ తయారు చేశారు, క్వాంటిటీ, మ్యాగ్జిమం రిటైల్ ప్రైస్ ఉండాలని సూచించారు. వ్యాపారం చేసుకునే ప్రతి ఒక్కరు పై నియమ నిబంధనలను పాటించాలని తెలిపారు. అట్లు లేని ఎడల మా దృష్టికి వస్తే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అధికారులకు అండగా ఉంటా

### గెజిటెడ్ అధికారుల సంఘానికి చీఫ్ సెక్రటరీ విజయానంద్ హామీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: గెజిటెడ్ అధికారుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు ఆధ్వర్యంలో సంఘం 2025 క్యాలెండర్‌ను బుధవారం సెక్రటేరియట్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రెటరీ విజయానంద్ మాట్లాడుతూ అధికారులకు ఎప్పుడు అండగా ఉంటానని రాష్ట్రంలోని ఏ జిల్లాలో ఉన్న గెజిటెడ్ అధికారుల సమస్యలైన సంఘం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వస్తే తప్పనిసరిగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని గజిటెడ్ అధికారుల సంఘానికి చీఫ్ సెక్రటరీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో సంఘ నాయకులు ప్రధాన కార్యదర్శి కె.వియస్ నారాయణ, ఉపాధ్యక్షులు ఎన్ కెవి ప్రసాద్‌రావు, జి.ప్రభా కరరావు, ఆర్.శ్రీనివాసులు డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫైనాన్స్ అనుమతి రాగానే రుణాల దరఖాస్తులకు ఆన్‌లైన్ ప్రారంభిస్తాం

### రుణాలను గ్రౌండింగ్ చేస్తాం: దళిత నేత నీలం నాగేంద్రతో మంత్రి స్వామి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఫైనాన్స్ అనుమతి రాగానే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తు చేసుకునే సైట్ ప్రారంభిస్తామని, యూనిట్లు గ్రౌండ్ చేస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రకటించారు. బుధవారం కలెక్టరేట్లో వివిధ శాఖల సమీక్షకు హాజరైన మంత్రి స్వామితో దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మాట్లాడారు. కార్పొరేషన్ రుణాల గురించి చర్చించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ల లోన్ యూనిట్ల సంఖ్యను పెంచాలని, రుణాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఆన్లైన్ ఓపెన్ చేయాలని నాగేంద్రరావు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర మంత్రితో మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ 912 యూనిట్లు, బీసీ కార్పొరేషన్ 1094 యూనిట్లు, ఎస్టీ కార్పొరేషన్ కేవలం 113 యూనిట్లు ఇచ్చేందుకు 2024-25 యాక్షన్ ప్లాన్లు రూపొందించాయన్నారు. ఫైనాన్స్ క్లియరెన్స్ కోసం ఎదురు చూస్తున్నామని, ఫైనాన్స్ క్లియరెన్స్ రాగానే దరఖాస్తులు తీసుకుంటామని, రుణాలు మంజూరు చేస్తామని మంత్రి స్వామి నీలం నాగేంద్రకు తెలిపారుమంత్రి స్వామితో నాగేంద్ర మాట్లాడే సమయంలో శాసన సభ్యులు దామచర్ల జనార్దన్‌రావు, కందుల నారాయణరెడ్డి, వైపాలెం ఇన్చార్జి ఎరిక్షన్ బాబులు ఉన్నారు.

# యువతరానికి ఆదర్శం మంత్రి లోకేష్

### మంత్రి లోకేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: సవాళ్లను దాటి లక్ష్యాలు చేరుకోవడంలో మంత్రి లోకేష్ ప్రస్థానం కోట్లాది మంది యువతకు ఆదర్శమంటూ లోకేష్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలను దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాట స్ఫూర్తికి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వంలో ప్రజల ఆకాంక్షల ప్రతినిధిగా లోకేష్‌ను అభివర్ణించారు. అటు రాష్ట్రమంత్రిగా, ఇటు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా లోకేష్ తనదైన ముద్ర వేస్తున్నారని, యువతకు నాణ్యమైన విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, పార్టీ కార్యకర్తలకు కొండంత భరోసా అయి నిలుస్తూ తండ్రికి తగిన వారసుడు అనిపించుకుంటున్నారని డాక్టర్ లక్ష్మి కొనియాడారు.ఆయన ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని అభిలాషించారు.మరీ ముఖ్యంగా ఎన్టీఆర్ మనవడిగా, చంద్రబాబు కుమారుడిగా పార్టీ అభివృద్ధికి చేస్తున్న కృషికి నిదర్శనం ఇటీవలే తెలుగుదేశం పార్టీ రికార్డు స్థాయిలో కోటి సభ్యత్వాల మార్కును అందుకోవడం జరిగిందని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వంలో ఐటీ, విద్యాశాఖ మంత్రిగా, తెలుగుదేశం గత ప్రభుత్వంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఐటీ శాఖల మంత్రిగా చేసిన సేవలు మంత్రిగా ఆయన పనితీరుకు నిదర్శనంగా చెప్పారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంగా కష్టంలో ఉన్న ప్పుడు యువగళం పాదయాత్ర ద్వారా కార్యకర్తల్లో ధైర్యం, పోరాట స్ఫూర్తిని నింపి ఈరోజు ఇలా అధికారంలో ఉండడానికి చేసిన కృషి ఎవరూ మరిచిపోలేరని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు.

# డిజేఆర్ టాలెంట్ టెస్ట్‌లో సాత్విక్, రూహి ప్రతిభ

### – ఎమ్మెల్యే దామచర్ల చేతులమీదుగా స్కాలర్‌షిప్ సర్టిఫికేట్ ప్రదానం –



ఒంగోలు, మేజర్‌న్యూస్: డిజేఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ఒంగోలులోని విక్రమ్ హైస్కూల్ విద్యార్ధిని విద్యార్థులు జీ.వెంకట సాత్విక్, ఎస్‌కె రూహి సత్తాను చాటారు. పరీక్షలో ప్రతిభను కనబర్చిన సాత్విక్, రూహిలు సోమవారం ఒంగోలులోని నిర్వహించిన కార్యక్రమంలో శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ చేతుల మీదగా స్కాలర్ షిప్ సర్టిఫికేట్‌ను అందుకున్నారు. చదువు బాధ్యతను డిజేఆర్ ట్రస్ట్ చూసుకుంటుందని, బాగా చదవాలని దామచర్ల ఆకాంక్షించారు. విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. మా స్కూల్‌లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు సాత్విక్, రూహిలు టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చి డిజేఆర్ ట్రస్ట్ ద్వారా స్కాలర్ షిప్ సర్టిఫికేట్‌ను శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ చేతుల మీదగా అందుకోవడం చాలా ఆనందంగా ఉందని విక్రమ్ హైస్కూల్ కరస్పాండెంట్ చిరంజీవి, డైరేక్టర్ నరేంద్ర హర్షం వ్యక్తం చేశారు.

## కిరణ్ చిత్రపటానికి ఘన నివాళులు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో గ్రామ టిడిపి యువనేత ఈనెల 8న గుండెపోటుతో మృతి చెందడంతో బుధవారం గ్రామంలో పెద్దకర్మ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంకు రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ కిరణ్ చిత్రపటాన్ని పూలమాలవేసి నివాళులర్పిం చారు. కిరణ్ గుండె పోటుతో మృతి చెందడం పార్టీకి తీరని లోటని ఈకుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటామని మంత్రి భరోసా కల్పించారు. వీరి వెంట మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ, గ్రామ టిడిపి నాయకులు వెంకట్రావు, సురేష్, బ్రహ్మయ్య, కృష్ణ పాల్గొన్నారు.



## మల్లవరపు జాన్‌కు ఘన నివాళులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పద్య కవుల్లో, ప్రజాకవి స్వర్గీయ మల్లవరపు జాన్ జయంతిని పురస్కరించుకొని బుధవారం చీమకుర్తి జవహర్ నర్సింగ్ హెూమ్‌లో మల్లవరపు జాన్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బందా జవహార్ చీమకుర్తి మండలం చీమకుర్తి మాదిగ పల్లెలో జన్మించి ఎంతో కీర్తికెక్కిన మహనీయులు స్వర్గీయ మల్లవరపు జాన్ అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాటిబండ్ల రాజ సులోచన, కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, లయన్స్ క్లబ్ డైరెక్టర్ చలువాది రమేష్, రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు పిన్నిక శ్రీనివాసులు మాజీఎమ్మార్పీఎస్ నాయకులు బి. రత్నము జనరాజుపల్లి యాకోబ్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని డిఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపేట పంచాయితీ పరిధిలోని సచివాలయంలో బుధవారం నిర్వహిస్తున్న జాతీయవ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సకాలంలో పిల్లలకు, తల్లులకు టీకాలు వేయడం వలన తల్లి బిడ్డలు క్షేమంగా ఉండటం జరుగుతుందన్నారు. గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి, కాన్పుల సమయంలో హాస్పిటల్ నందు కాన్పులు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వేటపాలెం ఆరోగ్యశాఖ వైద్యాధికారులు డాక్టర్ వై.స్వాతి, కిరణ్, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు సేవలు వెలకట్టలేనివి

### మాజీ మండలం విద్యాశాఖాధికారి పి.వి.రాఘవరావు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: తెలుగు సినిమా తొలినాళ్ళ అగ్ర నటుడు అక్కినేని నాగేశ్వరరావు చిత్ర పరిశ్రమకు చేసిన సేవలు వెలకట్టలేనివని విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి పీ.వీ.రాఘవరావు అన్నారు. బుధవారం నటరాజ కళాకేంద్రంలో అక్కినేని నాగేశ్వరరావు వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గంటా కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి పి.వి. రాఘవరావు మాట్లాడుతూ ఏడు దశాబ్దాల సినీ పరిశ్రమలో ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్న అగ్ర నటుడు ఏ.ఎన్.ఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గంగిశెట్టి నరసింహారావు ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ సూపర్వైజర్ బాలకోటయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శుద్ధపల్లి వెంకటేశ్వర్లు, వై. వెంకట శేషారావు, కటకం వెంకటేశ్వర్లు, మద్దిపాడు సర్పంచ్ మద్దిరాల వెంకటేశ్వర్లు, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు నేలటూరి వెంకట సత్య నారాయణ, పురాల శెట్టి నరసింహారావు, ఈమని సుబ్బారావు, దేవరశెట్టి ఎలమంద, కాకుమాను వెంకట సుబ్బారావు, పర్వతరెడ్డి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# రహదారి భద్రతా నిబంధనలను పాటించాలి

- రహదారి భద్రతా మాసోత్సవాల్లో 'వాక్ థాన్' ర్యాలీ ప్రారంభించిన మంత్రి డా. డోల శ్రీబాలవీరాంజనేయస్వామి
- ర్యాలీలో పాల్గొన్న ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్ అన్సారియా, ఎస్పీ దామోదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: రహదారి భద్రతా నియమాలను పాటించడం మనందరి బాధ్యత అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. 'రహదారి భద్రతా మాసోత్సవాల'లో భాగంగా రవాణా శాఖ అధ్వర్యంలో బుధవారం ఒంగోలులో కళాశాల విద్యార్థులతో నిర్వహించిన 'వాక్ థాన్'ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. కర్నూల్ రోడ్‌లోని ఫ్లై ఓవర్ జంక్షన్ వద్ద ప్రారంభమైన ఈ వాక్ దాన్ పట్టణ పురవీధుల గుండా చర్చి సెంటర్ వరకు సాగింది. ఈ వాక్ థాన్‌లో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసు లురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్, డి.టి.సి ఆర్. సుశీల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన భద్రత కోసం ఏర్పాటు చేసిన నియమాలను మనందరం పాటించాల న్నారు. నిబంధనల మేరకు మాత్రమే వాహనాల్లో ప్రయాణించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఎంపీ మాట్లాడుతూ రహదారి ప్రమాదాల్లో గాయపడిన వారిని తక్షణం ఆస్పత్రికి తరలించి చికిత్స అందించాలన్నారు. రహదారి ప్రమాద బాధితులను ఆస్పత్రులకు తరలించిన వారికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను కూడా అందజేస్తోం దన్నారు. ఎం.ఎల్.ఏ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరమన్నారు. అందుకే నిబంధనల ప్రకారం వాహనాలు నడపాలని చెప్పారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఈ నెల రోజుల పాటు వివిధ కార్యక్రమాల ద్వారా భద్రత పై అవగాహన కల్పించడం జరగుతుందన్నారు. జిల్లా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ రహదారి భద్రతా నిబం ధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. సీట్ బెల్ట్, హెల్మెట్ వినియోగం తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, ఇతర ప్రజా ప్రతినిధులు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థలో పెనుమార్పులు

- ఒంగోలులో రూ.6 కోట్ల 15 లక్షలతో బాలికల నూతన వసతి గృహాలకు శంకుస్థాపన
- శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి స్వామి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. ఒంగోలు నగరంలో 6 కోట్ల 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాలికల నూతన వసతి గృహాలకు బుధవారం ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజా కార్యక్ర మాలు నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఒంగోలు నగరంలో 30 కోట్ల రూపాయల వ్యయంతో విద్యార్థుల కోసం వసతి గృహాలను నిర్మిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం బాలికల వసతి గృహాన్ని 6 కోట్ల 15 లక్షలరూపాయల వ్యయంతో నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని వసతి గృహాలకు 143 కోట్ల రూపాయల వ్యయంతో మరమ్మత్తులు చేస్తున్నామన్నారు. బాలురకు కూడా వసతి గృహం నిర్మిండానికి ప్రస్తుతం తూర్పు పాలెంలో ఉన్న స్థలాన్ని పాఠశాలకు దగ్గరకు ఎక్సేంజ్ చేసేలా చర్యాలు తీసుకుంటామన్నారు. హాస్టల్ పిల్లల భద్రత, ప్రాంగణంలో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. హాస్టల్ పిల్లలకు అవసరమైన దుప్పట్లు, పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు చెల్లించామ న్నారు. ఎం.పి. మాట్లాడుతూ, ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తోంద న్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వసతి గృహంలో 600 మంది విద్యార్థినులకు వసతి కల్పించడం జరుగుతుందన్నారు. కలెక్టరు, మేయర్ మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధికి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, ఎస్.సి. కార్పోరేషన్ ఈ.డి. అర్జున్ నాయక్, ఏ.పి.ఇ.డబ్ల్యు.ఐ.డి.సి. ఈ.ఈ. భాస్కర బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గిద్దలూరు సమస్యలపై గళం విప్పిన ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి అధ్యక్ష తన జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్, ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్లపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. నియోజక వర్గంలోని సాంఘిక సంక్షేమ, ఆర్‌డబ్ల్యుఎస్ వైద్యశాఖలకు సంబందించిన సమస్య లను లేవనెత్తి వాటిని పరిష్కారం చేయాలన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు గిద్దలూరు నియోజకవర్గంలో 17 ఉన్నాయని, ఇందులో ఏఎస్‌డ బ్ల్యూఓ పాయింట్స్ 2 మాత్రమే ఉన్నాయని, వసతి గృహాలకు పూర్తి స్థాయిలో స్వంత భావనాలు లేకపోవటంతో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, నూతన స్వంత భవనాల నిర్మాణానికి రెవిన్యూ శాఖ ద్వారా స్థల సేకరణ చేయించి, విద్యార్థులకు సరైన సౌకర్యాల కల్పనకు విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. అదే విధంగా బెస్తవారిపేట మండలంలో ఒక ఎస్‌టి ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేయాలని, బిసి సంక్షేమ వసతి గృహాలకు స్థలం కేటాయించాలని, రాచర్ల, అర్ధవీడు గురుకులాల్లో డిగ్రీ తరగతులను అందుబాటులోకి తేవాలని కోరారు. ఎస్సి, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో ఉద్యోగుల కొరత ఉందని ఆ ఖాళీలను భర్తీ చేయా లన్నారు. గిద్దలూరు నియోజకవర్గం వెనుకబడిన వర్షాదార ప్రాంతం కావటంతో రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నాయన్నారు. గతంలో జలజీవన్ మిషన్ తాగునీరు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికిని పనులు పూర్తి కాలేదని, రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని గిద్దలూరు నియోజకవర్గం లో త్రాగునీటి సమస్య పరిష్కారానికి ఎస్డీఎఫ్ నిధులు మంజూరు చేయవలసిందిగా కోరారు. గిద్దలూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో అన్ని విభాగాల వైద్యులను అందుబాటులోకి తీసుకొని రావాలని, మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి రోగులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, కంభం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు అన్నీ విభాగాల వైద్యులను అందుబాటులోకి తేవాలని కోరారు.

# ఏలూరి జన్మదినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

- 26న క్యాంపు కార్యాలయంలో వైద్యశిబిరాలు
- ఏలూరి యూత్ ఫిట్ నెస్ సెంటర్ ప్రారంభం
- అమెరికన్ ఆంకాలజీ ఆస్పత్రి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్
- తెలుగు యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం
- అమరావతి హాస్పిటల్ సౌజన్యంతో కార్డియాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, న్యూరోసేవలు
- ఏర్పాట్లను పరిశీలించిన నాయకులు క్యాంప్ కార్యాలయ ప్రతినిధులు





మార్టూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఈనెల 26న విజనరీ లీడర్ అవార్డు గ్రహీత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవ వేడుకలకు భారీ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు సన్నద్ధమయ్యారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం వేదికగా జన్మదినోత్సవ వేడుకలను పలు సేవా కార్యక్రమాలు, వైద్యశిబిరాలు నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ క్యాంపులో అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్య పరీక్షలు, స్కానింగ్ పరీక్షలు, ఉచితంగా మందులు అందించనున్నారు. ప్రధానంగా కార్డియాలజీ, న్యూరాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థో, యూరాలజీ, రేడియాలజీ, వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. నోవా అగ్రిటెక్, శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏలూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 80 మంది దివ్యాంగులకు ఎలక్ట్రికల్ మూడు చక్రాల సైకిళ్లు, వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, చేతి కర్రలు, మెడ పట్టీలు, నడుము పట్టీలు అందించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఏలూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, తెలుగు యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది.

**క్యాన్సర్ స్క్రీనింగ్**

గుంటూరు అమెరికన్ ఆంకాలజీ క్యాన్సర్ ఆస్పత్రి సహకారంతో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పుట్టినరోజు పురస్కరించుకొని నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పరీక్షలు చేసేలా పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నారు.

**గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ప్రారంభం**

నిరుద్యోగ యువతకు శిక్షణ ఉపాధి ఉద్యోగం కల్పించాలని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. రెవెన్యూ శాఖ అనగాని సత్య ప్రసాద్, విద్యుత్ శాఖ గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఫౌండేషన్ ఆవిష్కరించనున్నారు. గ్రామీణ యువకులను శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంచాలని లక్ష్యంతో క్యాంపు కార్యాలయంలో ఏలూరి యూత్ ఫిట్‌నెస్ సెంటరును నిర్మించారు. అలాగే అవుట్ డోర్ జిమ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. మంత్రులు అనగాని, గొట్టిపాటి చేతులమీదుగా ప్రారంభించనున్నారు.

# రైతన్నల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: రైతు ప్రయోజనాలు కాపాడే విషయంలో కూటమి ప్రభుత్వధ్యేయమని,అందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు తెలిపారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎరువులు కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్లో రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉంచేందుకు మార్కెట్ యార్డ్ లో ఎరువులు కొనుగోలుకేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఎరువుల కోసం రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని తగినమేర ఎరువులు అందుబాటులో విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు గుర్తు చేశారు.గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో తెనాలిలో ఉన్న వేమురు ను ప్రత్యేక మార్కెట్ యార్డ్ నెలకొల్పడం జరిగిందన్నారు. ఆనాడు తాము చేసిన అభివృద్ధి తప్ప గత ఐదేళ్లలో వేమూరు మార్కెట్ యార్డ్ లో ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదని విస్మయం వ్యక్తం చేశారు.అదికాక గత ప్రభుత్వంలో ఇసుక డంపింగ్ యార్డ్ గా వినియోగించి యార్డు ప్రహరీ గోడల సైతం ధ్వంసం చేశారని విమర్శించారు. రాబోయే రోజుల్లో వేమూరు మార్కెట్ యార్డ్ ను ఆదర్శంగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా రైతులకు ఎరువులు అందజేశారు కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జెడి కె శ్రీనివాసరావు,మార్క్ఫెడ్ మేనేజర్ కరుణ,డి సి ఎం ఎస్ మేనేజర్ హరగోపాల్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయ్ బాబు,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గొట్టిపాటి భానుగంగాధర్, జనసేన నాయకులు రాజేష్, అమ్మిశెట్టి కిషోర్,మండల వ్యవసాయ అధికారి సునీత, టిడిపి నాయకులు వేమూరి మురళీకృష్ణ,మన్నే పసి,షేక్ అనీఫ్,వేల్పుల రవిప్రసాద్,లంకోజీ మల్లేశ్వరరావు,గోపాలం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# నివాస ప్రాంతంలో ఉపాధి కల్పించాలి: మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్



బాపట్ల, మేజర్‌న్యూస్: వలసలు నివారించి నివాస ప్రాంతంలో ఉపాధి కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డ్వామా పీడీ విజయలక్ష్మి లకు జల్లి విల్సన్, సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జేబీ శ్రీధర్ లు స్వయంగా వినతిపత్రాలు ఇచ్చి వలసలు నివారించాలని కోరారు. ఈ సందర్భంగా జల్లి విల్సన్ మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ పనులు ముగిసిన నేపథ్యంలో ఉపాధి లేక కూలీలు వలసలు వెళుతున్నారని మహాత్మ గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకంలో ప్రతి ఒక్కరికి 200 రోజులు పనిదినాలు కల్పించి రోజుకు రూ.700 కూలీ రేటు చెల్లించాలన్నారు. ప్రభుత్వాలు మారినా పాలకులు మారుతున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించటంలో ఘోరంగా విఫలమవుతున్నారు. జిల్లాలోని అద్దంకి, బాపట్ల, పర్చూరు నియోజకవర్గాల్లో అధికంగా వ్యవసాయ కూలీలు వలసలు వెళుతున్నారన్నారు. వ్యవసాయ కూలీలకు స్వంత గ్రామంలోనే పని కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన పథకం పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో అమలు కావటం లేదన్నారు. వలసలు నివారించేందుకు వెంటనే ప్రభుత్వం వారి సొంత గ్రామీణ ప్రాంతాల్లో పనులు కల్పించాలని కోరారు.






నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

సంక్షేమ హాస్టళ్ళ నిర్వాహణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

పది పరీక్షల్లో వసతి గృహ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందించాలి

ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలి, పారిశుద్ధ్యం మెరుగుపడాలి

ప్రభుత్వ శాఖల సమీక్షలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోల శ్రీబాలవీరాంజనేయస్వామి

భవన నిర్మాణాలకు ఎంపి ల్యాడ్స్‌ను కేటాయిస్తాం: ఎంపి మాగుంట

రిమ్స్ వైద్యశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: ఎమ్మెల్యే దామచర్ల

పలు సమస్యలను లేవనెత్తిన పశ్చిమ ప్రాంత శాసనసభ్యులు

# బాధ్యతగా పని చేయండి.. జిల్లా ప్రగతిని సాధించండి

ఒంగోలు, మేజర్‌న్యూస్: పేద పిల్లలు చదువుకుంటున్న సంక్షేమ హాస్టళ్ళ నిర్వహణలో గానీ, ఉత్తమ పరీక్ష ఫలితాలు రాబట్టడంలోగానీ నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. బుధవారం ఆయన ప్రకాశం భవనంలో సాంఘిక సంక్షేమ, వైద్య ఆరోగ్య, తాగునీటి సరఫరా శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, ఉగ్ర నరసింహారెడ్డి కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాలతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్ళ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 143కోట్ల రూపాయలను హాస్టళ్ళ మరమ్మతుల కోసం ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో మరమ్మతు పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా హాస్టళ్ళ నిర్మాణం అవసరంపైనా ఆయన ఆరా తీశారు. సంక్షేమ హాస్టల్లోని సిబ్బంది, ట్యూటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ హాస్టల్లో పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా మరింత దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన ఫలితాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. హాస్టల్లోని విద్యార్థులకు రెగ్యులర్గా ఆరోగ్య పరీక్షలు చేయాలని పునరుద్ఘాటించారు. ఖాళీలు ఉన్న చోట విద్యార్థుల సామాజిక తరగతితో సంబంధం లేకుండా అడ్మిషన్లు మంజూరు చేయాలని మంత్రి చెప్పారు. దివ్యాంగులైన విద్యార్థులు పెన్షన్ల కోసం ప్రతి నెల వారి స్వగ్రామాలకు వెళ్లకుండా ఆన్లైన్లో పెన్షన్ డబ్బులను వారి ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినందున ఈ దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలోని ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని, మాతా శిశు మరణాలు తగ్గించాలని, ఆసుపత్రులలో ప్రసవాలు పెంచాలని, ఆసుపత్రుల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని మంత్రి ఆదేశించారు. గుండెపోటు సంభవించినప్పుడు తక్షణమే ప్రమాదాన్ని నివారించడానికి ఇంజక్షన్ వేసే స్టెమీ ప్రాసెస్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో తాగునీటి సరఫరా అవుతున్న తీరును మంత్రి అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఆగస్టు వరకు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సాగర్ జలాలను మరో విడత విడుదల చేయనున్నారని, వాటితో చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని మంత్రి చెప్పారు.

**ప్రభుత్వ వైద్యశాలలో సేవలు మెరుగుపడాలి**
**- మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో 800 ఉన్న ఓపీలు ప్రస్తుతం 200లకు తగ్గిపోయాయని అన్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగులపై శ్రద్ధ పెట్టకుండా వైద్యులు ప్రైవేట్‌గా ప్రాక్టీస్ చేస్తున్నారని చెప్పారు. శానిటరీ వర్కర్‌ను ఏజెంట్గా పెట్టుకుని దివ్యాంగుల పెన్షన్ కోసం నకిలీ సర్టిఫికెట్లను వైద్యులు మంజూరు చేశారని ఎమ్మెల్యే చెప్పారు. ఇప్పటివరకు సదరు శానిటరీ వర్కర్‌పైన చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు.

**గైనకాలజిస్ట్‌పై చర్యలు తీసుకోవాలి**
**- కనగిరి శాసన సభ్యులు డా. ఉగ్ర నరసింహారెడ్డి**

కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ పామూరు సామాజిక ఆరోగ్య కేంద్రం నుంచి కనిగిరికి డిప్యూటేషన్ పైన వేసిన గైనకాలజిస్ట్ అక్కడ విధులు నిర్వహించడం లేదని, పామూరుకు కూడా తిరిగి రాలేదని, చెప్పకుండా విధులకు గైర్హాజరైన ఆమెపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

**రిమ్స్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి**
**- ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్**

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ రిమ్స్ ఆసుపత్రి పై వచ్చే నెల మొదటి వారంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. దాతల సహాయంతో ఆసుపత్రిని మరించగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. మోటార్లు పనిచేయకపోవడం వలన మద్దిపాడు. ఒంగోలు, కొత్తపట్నం మండలాల్లోని సుమారు 50 గ్రామాలకు మంచినీటి సరఫరాలో 17 రోజులపాటు సమస్య తలెత్తినదని అన్నారు. ఇలాంటి సమయంలో ఉపయోగపడేలా స్పేర్ భాగాలను ముందుగానే ఎందుకు అందుబాటులో పెట్టుకోలేదని అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకుని ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒంగోలు నగర పరిధిలో వినియోగించకుండా ఉన్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌కు చెందిన 146 ఎకరాలను రెవిన్యూశాఖకు బదలాయిస్తే పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వవచ్చని ఆయన అన్నారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

**ఏరియా వైద్యశాలో వైద్యులను నియమించాలి**
**- గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి**

గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఏరియా ఆసుపత్రిలో రేడియాలజిస్టు, పీడియాట్రీషియన్, అనస్థీషియా వైద్యులను నియమించాలని కోరారు. ఆ ఆసుపత్రిలో ఉన్న నియో నాటల్ కేర్ యూనిట్‌ను స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్గా అప్గ్రేడ్ చేయాలని, కంభం ఆసుపత్రిలో డాక్టర్ పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో 500 అడుగుల కంటే లోతులో ఉన్న బోర్వెల్స్ మాత్రమే పనిచేస్తున్నాయని, వేసవిని దృష్టిలో పెట్టుకుని అన్ని బోర్వెల్స్ కు మరమ్మతులు చేయాలని, భూగర్భ నీటిమట్టాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

**భవన నిర్మాణాలకు ఎంపి ల్యాండ్స్‌ను కేటాయిస్తాం**
**- ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి**

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ వివిధ భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులను తన ఎంపీ ల్యాడ్స్ నుంచి కేటాయిస్తానని, ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు చెప్పారు.

**ఆసుపత్రిలో తాత్కాలిక మార్చురీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**
**- దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి**

దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ గతంలో దర్శిలోని ప్రభుత్వ ఆసుపత్రికి మదర్ బ్లడ్ బ్యాంక్ గా చీరాల ఉండేదని, కొత్త జిల్లా ఏర్పడిన దృష్ట్యా మదర్ బ్లడ్ బ్యాంకును కూడా ప్రస్తుత జిల్లాలోనే అనుసంధానం చేస్తే బాగుంటుందని అన్నారు. దర్శి ఆసుపత్రిలో తాత్కాలిక మార్చురీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్.ఏ.పి. ప్రాజెక్టులోని ఫిల్టర్ బెడ్లు దెబ్బతిన్నందున వాటిపై దృష్టి పెట్టి సరి చేయించాలని కలెక్టర్‌ను కోరారు.

**మంచి నీటి ఎద్దడిని నివారించాలి**
**- వైపాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు**

ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ వేసవిలో తమ ప్రాంతంలో మంచినీటికి తీవ్ర ఎద్దడి ఉంటుందన్నారు. ఈ దృష్ట్యా ఇప్పటినుంచే అలాంటి గ్రామాలను గుర్తించి తాగునీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయించడంపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ను కోరారు. దోర్నాలలోని గిరిజనుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి అవసరమైన విధులను కేటాయించి నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని మంత్రిని కోరారు. ఎర్రగొండపాలెం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాత్ ల్యాబ్ ఏర్పాటు చేయటానికి దాతలు సుముఖంగా ఉన్నారని, ఇందుకు అవసరమైన భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

**ప్రజాప్రతినిధుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం - జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా**

కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్.సి. కార్పోరేషన్ ఈ.డి. అర్జున్ నాయక్, ఏ.పి.ఎస్.డబ్ల్యు.ఆర్.ఈ.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్ జయ, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏ.డి. అర్చన, డిఎంహెచ్‌వో టి. వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ సూరిబాబు, ఇరిగేషన్ ఎస్.ఈ. వరలక్ష్మి, ప్రాజెక్ట్స్ ఎస్.ఈ. బాలమురళీమోహన్, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. (ఇంచార్జ్) బాల శంకరరావు, రిమ్స్ సూపరింటెండెంట్ జమున, ఇతర అధికారులు పాల్గొన్నారు.







## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పశువులలో వచ్చే వ్యాధులు పట్ల పశు పోషకులు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ విజయలక్ష్మి కోరారు. మండలంలోని సింగన్న పాలెంలో బుధవారం పశు వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉన్నట్లు అయితే పాల దిగుబడి అధికంగా ఉంటుందని అన్నారు. రైతులకు మినరల్ మిక్చర్, నులి పురుగులు నివారణ మందులు పంపిణి చేశారు. వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మానం నరసింహ రావు, సెంట్రల్ బ్యాంకు మాజీ డైరెక్టర్ కందిమాళ్ళ చంద్ర మౌళి, బత్తిన వెంకటరావు, పశు పోషకులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్త్రీ శక్తి భవనంలో వెలుగు ఏపిఎం పి.రమేష్ బాబు ఆధ్వర్యంలో వయోజన విద్య వాలంటీర్ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి ఎం.వి.చక్రపాణి ప్రసాద్ పాల్గొని వాలంటరీ టీచర్లకు ఆయన చేతుల మీదుగా పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం డివిజన్ వయోజన విద్య సూపర్వైజర్ ఎస్.రవీంద్రారెడ్డిమాట్లాడుతూ ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమంలో నిరక్షరాస్యులుగా నమోదు కావడిన లబ్ధిదారులకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యల పై అవగాహనను అభ్యాసక వాచకాల ద్వారా బోధనా లతోపాటు ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ అక్షరాస్యత, క్రియాత్మక అక్షరాస్యతలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు రంగరత్తమ్మ, అకౌంటెంట్ శ్రీదేవి, వివో ఏలు పీరా, బి.నాగమల్లేశ్వరి, కరిష్మా, కిరణ్, వాలంటీర్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి తగ్గ తనయా వై.ఎస్.వర్షారెడ్డి

- వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ -



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రపంచ ప్రతిష్టాత్మక కింగ్స్ కాలేజ్ నుంచి మాస్టర్ ఆఫ్ సైన్స్ (ఫైనాన్స్) పట్టా పుచ్చుకున్న మాజీ సీఎం, వైసీపీ అధినేత వై.ఎస్.జగన్ కుమార్తె వర్షారెడ్డి తండ్రికి తగ్గ తనయా అని నిరూపించుకొన్నారని వైసీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పేర్కొన్నారు. తండ్రి వై.ఎస్. జగన్ తరహానే చదవుల్లోనూ రాణిస్తున్న ఆయన కుమార్తె మున్ముందు అన్ని రంగాలలో తండ్రి తరహాలోనే రాణి స్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. వై.ఎస్.జగన్ కుమార్తె వై.ఎస్.వర్షారెడ్డి ప్రపంచ ప్రతిష్టాత్మక కింగ్స్ కాలేజ్ నుంచి మాస్టర్ ఆఫ్ సైన్స్ (ఫైనాన్స్) పట్టా పుచ్చుకోవడం పట్ల వైసీపీ శ్రేణులంతా హర్షం వ్యక్తంచేస్తు న్నాం ని ఆయన వెల్లడించారు. మున్ముందు మరెన్న విజయాలను వై.ఎస్.వర్షారెడ్డి సాధించాలని ఆయన పేర్కొన్నారు.

## నేడు లోకేష్ జన్మదిన వేడుకలు

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను దర్శిలో నిర్వహిస్తు న్నట్లు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు పుల్లల చెరువు చిన్న, ప్రధాన కార్యదర్శి గుర్రం బాలకృష్ణ తెలిపారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా గురువారం దర్శి పట్టణంలోనే ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉదయం 11 గంటలకి తెలుగు యువతఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదానం జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు దర్శి టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, తెలుగు యువత నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు పాల్గొంటారని తెలిపారు. టిడిపి నాయకులు, అభిమానులు, మహిళలు పాల్గొనాలని కోరారు.

# ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి




కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం రైతుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజశ్రీ బుధవారం మల్లారెడ్డిపల్లి, బొడ్డువానిపల్లి ఏర్పాటుచేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వచ్చిందని, ఈ కార్యక్రమంలో ద్వారా ప్రతి రైతుకు ఈ రిజిస్ట్రీ ద్వారా ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యను ఏర్పాటు చేయడం జరుగుతుందని, రైతుల పోర్టల్ లో దీన్ని అప్లోడ్ చేయడం జరుగుతుందని, ప్రతి రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ సహాయకులు తమకు సంబంధించిన వివరా లను తెలియజేసినట్లయితే, అవి సంబంధిత పోర్టల్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు. దీనికి అర్హులు వ్యవసాయ ఆధారిత పనులు చేసేవారు భూమిగల రైతు వ్యవసాయ కూలీ కౌలు రైతులు కూడా అర్హులేనని తెలియజేశారు. నమోదు చేయించుకోవడానికి ఆధార్ కార్డు పాస్ బుక్కు, మొబైల్ నెంబర్ను వ్యవసాయ శాఖ సహాయ సిబ్బందికి అందజేసినట్లయితే వారు వివరాలను నమోదు చేయడం జరుగుతుందని అనంతరం ప్రతి రైతుకు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యను ఏర్పాటుచేసి దాని ద్వారానే ప్రభుత్వం అందించే ప్రతి రాయితీని పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ బ్యాంకు రుణాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

# స్వయం సహాయ సంఘాలను చైతన్యం చేయాలి



కొండేపి, మేజర్‌న్యూస్: స్థానిక డిఆర్‌డిఏ వెలుగు కార్యాలయంలో జిల్లా ప్రాజక్ట్ డైరెక్టర్ టి.రవికుమార్ బుధవారం సందర్శించి ఏపియం, సిసిలు, విఓఏలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జరుగుచున్న ప్రాజక్ట్ కార్యక్రమాలు ప్రోగ్రెస్‌పై సంతృప్తి ఉన్నట్లు తెలియజేశారు. మహిళా మార్ట్ ఏర్పాటు కొరకు తగు చర్యలు తీసుకోవాలని స్టాఫ్‌కి ఆదేశాలిచ్చారు. ప్రతి సభ్యురాలికి వాటాధనం కట్టించి వాటా దారులు చేయాలన్నారు. ఈ మార్ట్ ఏర్పాటు కు భవనాన్ని త్వరగా గుర్తించాలన్నారు. వెలుగు శాఖ ద్వారా ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అందుకొనే విధంగా స్వయం సహాయక సంఘాల సభ్యులను మరింత చైతన్యం చేయాలని సిబ్బంది సూచించారు. వారి పరిధిలో గ్రూపుల ఐబి వర్క్స్ గ్రేడింగ్‌లు, పొదుపులు, పుస్తక నిర్వహణ సక్రమముగా చేయాలన్నారు. ముఖ్యముగా మహిళల జీవనోపాధి కొరకు అందిస్తున్న సామాజిక పెట్టుబడి రుణాలు , స్త్రీ నిధి రుణాలు, ఎస్సీ, ఎస్టీలకు ఇస్తున్న ఉన్నతి రుణాలు విడుదల చేయడంలో చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ కె.కళ్యాణ్, ఏపియం బి.గోపినాథ్, సిసిలు డి.మల్లిఖార్జునరావు, వి.కృష్ణారావు, కె.రామాంజనేయులు, అకౌంటెంట్ జి.కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యశిబిరాలను స్వదినియోగం చేసుకోవాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం గ్రామాలలో నిర్వహించే పశు వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జరుగుమల్లి పశువైద్యాధికారి జె.శ్రావణి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పైడిపాడు గ్రామంలో పశు వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను పాడి రైతులు అందరూ వాటిని వినియోగించుకోవాలన్నారు. దూడలకు సన్న జీవాలకు నట్టల నివారణ మందులు వేయించుకోవాలని హామీ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పశువులకు నట్టల నివారణ మందులు తాగించడం ఆవులకు, గేదెలకు, దూడలకు, గొర్రెలకు, మేకలకు బొబ్బ వ్యాధి రాకుండా టీకాలు వేయడం జరుగుతుందని మరోసారి గుర్తు చేశారు. పశువులకు వివిధ పరీక్షలు చేసి మందులు ఉచితంగా పంపిణీ చేసినట్టు ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ నెల 31వ తేదీ వరకు గ్రామాలలో పశు వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

## పుచ్చకాయపల్లిలో పశువైద్య శిబిరం



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని పుచ్చకాయ ల పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య శిబిరంలో పెద్దరావీడు మండల పశు వైద్య అధికారి డాక్టర్ బాలు నాయక్ మాట్లాడుతూ పశువుల ఆరోగ్య పరిరక్షణ పాల ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి ప్రభుత్వం ఉచితంగా గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాల ద్వారా పశు వైద్య చికిత్సలు, నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్స, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన వంటి సేవలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వజ్రాల రామలక్ష్మమ్మ, గ్రామ నాయకులు కందుల పోల్ రెడ్డి, పోటిరెడ్డి వీరా రెడ్డి, పంచాయితీ సెక్రటరీ రామకోటమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ అలూ శ్రీనివాస రెడ్డి పశు వైద్య సహాయకులు వీరాంజనేయులు నాయక్, ప్రసాద్, ఎస్‌కె ఇస్మాయిల్, కిరణ్, అమీర్ బాషా, అల్లా బాకష్, తులసిరామ్ నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డాక్టరేట్ బొమ్మనబోయినకు అభినందనలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్యకు అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం న్యాయకళాశాల నందు భూముల సమస్యలు పరిష్కారం అంశంపై పిహెచ్‌డి డాక్టరేట్ పొందినందుకు బుధవారం కోవిలంపాడు గ్రామానికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకులు అమడసాని బాలకేశవరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ టిడిపి నాయకులు, అభిమానులు డాక్టర్ వెంగయ్యను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ న్యాయశాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ సాధించడం మండలానికి గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంగయ్య, అమడసాని బాలకేశవరెడ్డి, బొబ్బూరి రమేష్, ఏ.రామకృష్ణం రాజు, బి.వెంకటాద్రి, దొనపాటి మోహనరెడ్డి, అమడసాని చినకేశవరెడ్డి, ఏ.బాలచంద్రారెడ్డి, షేక్ ఖలీల్, పి.నారాయ ణరావు, వై.గంగయ్య, బాలకాశయ్య, సూరి, కాలువ నరసయ్య, మోషే, వెంకటకొండయ్య, జమకాల ఓబయ్య, కె.ప్రసాద్, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి: చైర్మన్ పిచ్చయ్య



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నగర పంచాయతీ పరిధిలోని సమస్యలపై మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా 1వ వార్డులో మున్సిపల్ చైర్మన్ నారపుసెట్టి పిచ్చయ్య పర్యటించారు. మున్సిపల్ చైర్మన్ నారపుసెట్టి పిచ్చయ్య వార్డు ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సిసి రోడ్లు సైడ్ కాలువల నిర్మాణానికి ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్, ఏ.శ్రీనివాస్ ఒకటో వార్డు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కెవికె స్టేడియం దుకాణాల టెండర్‌కు ఆహ్వానం



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పిఎస్ శిరీష, బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశాల మేరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అద్దంకి కెవికె స్టేడియం ఆవరణలో ఉన్న 6 దుకాణాల ఎస్ ఏ ఏ పి(శాప్ )వారి నోటిఫికేషన్ షెడ్యూలు విడుదల చేశారు. ఆసక్తి గలవారు ఈ షాపులను టెండర్ రూపంలో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈనెల 28వ తారీకు లోపు టెండర్ ను వెబ్సైట్ లో పొందుపరచాలని కోరా రు.http://ww w.sports. ap.gov.in ný²¹> saap. coaches @gmail. com కు డిడి రూపంలో పది వేల రూపాయలు చెల్లించాలని కోరారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు వంద రోజులు పని కల్పించుట, ప్రతి గ్రామపంచాయతీలో 25 ఫారం పాండ్లు, ప్రతి గ్రామ పంచాయతీకి 50 సోక్ పిట్స్, తదితర విషయాలపై ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష నిర్వహించి తగు సూచనలు జారీ చేశారు. అనంతరం సచివాలయ సిబ్బం దితో సమావేశం నిర్వహించి మిస్సింగ్ సిటిజన్స్, ఓడిఎఫ్ ప్లస్ సర్వే, ఏపీ సేవ, సర్వీసెస్ అమౌంట్, కమ్యూనిటీ అసెట్స్ తదితర విషయాలపై సమీక్ష నిర్వహించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా, ఉపాధి హామీ ఏపీవో శ్రీనివాస్ నాయక్, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నాగంపల్లి పశు వైద్యశిబిరంలో దూడలకు సూడి పరీక్షలు

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని నాగంపల్లి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరమును పశు వైద్యాధికారిని డాక్టర్ వి.రాజలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నాగంపల్లి టిడిపి నాయకులు మాజీ వైస్‌ఎంపీపీ సానికొమ్ము వెంకటేశ్వర్లురెడ్డి రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. మండలంలోని అన్ని పంచాయతీలలో ఈ పశు ఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని పశు వైద్యాధికారిని అన్నారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ వరలక్ష్మి పశు సంవర్ధక శాఖ సహాయకులు మేఘవత్ శివాజీ నాయక్, బరిగే శ్రీనివాసులు, ఓస్ కాసు వెంకటేశ్వరెడ్డి పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పశువులకు టీకాలు చూడి పరీక్షలు చేసారు. అలాగే పశువులు మరియు గొఱ్ఱెలకు నట్టల నివారణ మందు తాపించారు. పశువులకు అనారోగ్యం రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను డాక్టర్ వి రాజలక్ష్మి రైతులకు వివరించారు.

## ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ స్కాలర్‌షిప్ అందజేత



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సి బిలిటీ కింద ముగ్గురు విద్యార్థినిలకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మురళీకృష్ణ విద్యార్థినిలకు అందజేశారు. బుధవారం మండలంలోని మార్కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అత్యాల జ్యోత్స్న రాణి, ఎండ్లూరి సౌమ్య, పామూరు ప్రభుత్వ పాఠశాలకు చెందిన పాలేటి జెస్సీలు స్కాలర్ షిప్‌లకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ మురళీకృష్ణ, మార్కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు పంచాయతీ గ్రామసభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి అవసరమైన పనులను అదేవిధంగా గతంలో చేసిన పనుల గురించి నాయకులకు గ్రామస్థులకు పంచాయతీ సిబ్బంది వివరించారు.

ఈసందర్భంగా పంచాయతీ ప్రథమ పౌరుడు షేక్ బుజ్జి మాట్లాడుతూ కోవిలంపాడు పంచాయతీలోని కోవిలంపాడు మిట్టపాలెం శీలంవారిపల్లె గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించడానికి కృషిచేస్తున్నట్లు అదేవిధంగా పంచాయతీ సమగ్ర అభివృద్ధికి పార్టీలకతీతంగా నాయకులు, ప్రజలు సహకరించాలని బుజ్జి అన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి అవసరమైన పనులను నాయకులు గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ బుజ్జి, కార్యదర్శి పాండు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎన్.ఏ.పి వాటర్ ట్యాంక్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల





పొదిలి మేజర్ న్యూస్:నగర పంచాయతీ పరిధిలోని శ్రీ సాయి బాలాజీ నగర్ నందు ఎన్ఏపి సాగర్ వాటర్ ట్యాంకును ప్రారంభించిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి బాలాజీ నగర్‌లో ఎన్నో రోజులుగా సాగర్ వాటర్ కోసం ఇబ్బందిపడుతున్న ప్రజలకు మూల పడిన ట్యాంకను పునరప్రారంభంచేసి ఎన్ని ఎన్ఏపి లైన్‌కి కనెక్ట్ చేసి వారికి నీటి కొరత లేకుండా విముక్తి కల్పించామన్నారు.

ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ పి.శ్రీనివాసులు, ఎంపీడీవో శోభన్ బాబు, నాయక్, శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీరావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి అవులూరు యలమంద, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరావు, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షైక్ రసూల్, మండల పట్టణ అధ్యక్షుడు ముల్లా ఖుదుస్, మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమాంస, మాజీ సర్పంచ్ మల్లవరం వెంకట్రావు, కాటూరి చిన్నబాబు, చిన్నారికట్ల సొసైటీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, మాదిరెడ్డిపాలెం సొసైటీ డైరెక్టర్ బత్తిన ఓబయ్య, తానికొండ వెంకట్రావు, నారి బోయిన తురుపతయ్య, సురేష్, దంతులూరి వెంకట్రావు, మండల తెలుగు యువత పోపూరి నరేష్ బాబు మహిళా నాయకులు గౌసియా, మెహరున్నిసా, షేక్ బుడ్డి జిలాని, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, రోళ్ల శ్రీను, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వడ్డెర సంక్షేమమే లక్ష్యం

### జిల్లా సంక్షేమ వడ్డెర సంఘ అధ్యక్షులు తిరుపతి శ్రీనివాసరావు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: వడ్డెర సంఘ సంక్షేమమే తన లక్ష్యమని జిల్లా వడ్డెర సంఘ సంక్షేమ అధ్యక్షులు తిరుపతి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రమైన త్రిపురాంతకంలో వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు తిరుపతి శ్రీనివాసరావు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 30లక్షల మందికి పైగా వడ్డెర సామాజిక వర్గ జనాభా కలిగి ఉన్నారని అందుకే రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులుగా దేవండ్ల మురళి నీ ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని శ్రీనివాసరావు తెలిపారు. తెలుగు దేశం పార్టీలో కార్యకర్త స్థాయి నుండి నాయకుడు స్థాయి వరకు ఎదిగిన దేవండ్ల మురళిని రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నుకోవడం జరిగిందని వడియ రాజులు నిత్యం శ్రమజీవులని వారి స్థితిగతులను ప్రభుత్వానికి తెలియజేసి వడ్డెర సంక్షేమానికి సేవలందించే నాయకుడని అందుకే మురళికి రాష్ట్ర అధ్యక్ష పదవి కట్టపెట్టినందుకు తాము ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నామని శ్రీనివాస రావు అన్నారు. వడ్డెరలకు ఎప్పుడు అందుబాటులో ఉండి వారి సంక్షేమం కోసం తాను మురళీ కలిసి పనిచేస్తామని శ్రీనివాసరావు అన్నారు. వడ్డెరల సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని శ్రీనివాసరావు అన్నారు. విలేకరుల సమావేశంలో కొమిరి ఏగయ్య బాణాల పెద్ద రామయ్య, దేవండ్ల వీరనారాయణ, బండారు గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే పెరేడ్‌కు 'ప్రకాశం' విద్యార్థులు



కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రతి సంవత్సరం విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో జరగనున్న లోకల్ రిపబ్లిక్ డే క్యాంపు (పరేడ్) సెలెక్షన్‌లో భాగంగా గుంటూరు గ్రూప్ పరిధిలో నిర్వహించిన సెలక్షన్లో ఆంధ్రలో ఉన్నటువంటి ఎన్.సి.సి గ్రూప్స్ అన్ని పాల్గొనగా మొత్తం 70 మంది ఎన్.సి.సి క్యాడెట్లు ఎంపిక అయ్యారు. అందులో మన గుంటూరు గ్రూపు అండర్‌లో ఉన్నటువంటి 34 ఆంధ్ర బెటాలియన్ పరిధిలో ఉన్న 185 ఏ కాయ్ కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ నుంచి ఇద్దరూ ఎన్.సి.సి విద్యార్థినిలు సి.హెచ్.వెంకట శ్రావణి, పొల్లూరి గాయత్రిలు సీనియర్ వింగ్ క్యాడెట్లు ఎంపిక అయ్యారు వీరు గుంటూరు గ్రూపు నిర్వహించిన స్క్వాడ్రిల్ మరియు వెపన్ డ్రిల్‌లో ఎంపిక అయ్యారు. ఎంపికైన ఎన్.సి.సి విద్యార్థినిలు ఈనెల 27-01-2025 వరకు విజయవాడలో జరగబోవు గణతంత్ర దినోత్సవం క్యాంపులో పాల్గొంటారు. అదే విధంగా గణతంత్ర దినోత్సవం రోజున 26 జనవరిన సీఎం ముందు జరగ బోయే పెరేడ్‌లో పాల్గొంటారు.ఈ క్యాంపుకు ప్రతి సంవత్సరం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎన్.సి.సి విద్యార్థి, విద్యార్థినిలు ఎంపిక కావడం గర్వకారణంగా ఉందని సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్ ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఇలాంటి క్యాంపులకు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ మేనేజ్మెంట్ సహకారం ఎంతగానో ఉందని, ఎన్.సి.సి విద్యార్థులు ప్రతి సంవత్సరం సెలెక్ట్ కావడంతో ఎంతో ఆనందకరంగా ఉందని ఎన్.సి.సి నిర్వాహకులు, అకడమిక్ ఇన్‌ఛార్జి ఎస్.ఎన్. మీరావలి అసోసియేట్ ఎన్.సి.సి ఆఫీసర్, ఇంటర్నేషనల్ మౌంట్ నీర్ లెఫ్టినెంట్ షేక్.హిమామ్ షా, సహాయక ఎన్.సి.సి ఇన్‌చార్జి సంతోష్‌లు పేర్కొన్నారు.

# పెన్షన్‌దారుల ఆరోగ్య స్థితిని పరిశీలించిన వైద్య బృందం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తొమ్మిది గ్రామాల్లో అనారోగ్య సమస్యతో బాధపడుతూ రూ.15వేలు పింఛను తీసుకుంటున్న లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితులను జిల్లా వైద్యాధికారుల బృందం బుధవారం పరిశీలించారు. మండలంలోని తొమ్మిది గ్రామాల్లో 25 మంది అనారోగ్యంతో మంచంలో ఉంటూ రూ.15 వేలు పెన్షన్ తీసుకుంటున్నాను. వారి అనారోగ్య పరిస్థితులు సక్రమంగా ఉన్నాయా లేవా అనే విషయాలపై లబ్ధిదారులను కలిసి పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ సౌజన్య, డాక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు. గ్రామాల్లో తిరిగి అనారోగ్యంతో బాధపడుతున్న లబ్ధిదారులు పరిశీలించి నివేదికలను జిల్లాస్థాయి అధికారులకు పంపడం జరుగుతుందని వారు తెలిపారు.



## పశువులు, జీవాల సంరక్షణకు పశు వైద్యశిబిరాలు: ఏడిఏ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పశువులు జీవాల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామాల్లో పశుఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు సిఎస్ పురం పశుసంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్ రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని అయ్యలూరివారి పల్లె, రేగులచెలక పంచాయతీల్లో పశుఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గొర్రెలు, మేకలు, పశువులను పరిశీలించి అవసరమైన వాటికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం పశుపోషకులతో మాట్లాడుతూ ప్రభుత్వం పాడి, పశురైతుల ఆర్థిక సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుని అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు అదేవిధంగా గొర్రెలు మేకల పెంపకదారులకు విక్రయాలకు అందుబాటులో ఉండేలా కనిగిరి సమీపంలో గొర్రెల మార్కెట్ యార్డు ప్రారంభించినట్లు ప్రతి బుధవారం మార్కెట్ ఉంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్, పశు వైద్యసిబ్బంది, పాడి, పశు రైతులు పాల్గొన్నారు.

## సత్తాచాటిన శ్రీచైతన్య విద్యార్థులు



కందుకూరు, మేజర్‌న్యూస్: ఆలిండియా క్యాట్ (నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్) ఒలింపియాడ్ పరీక్ష నందు కందుకూరు, కోటారెడ్డి నగర్ లో ఉన్న శ్రీ చైతన్య హైస్కూలు లో చదువుచున్న 32 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనపర్చినట్లు ప్రిన్సిపల్ బి సురేష్ తెలిపారు. వీరిలో 5 మంది విద్యార్థులు క్యాష్ అవార్డుగా 1000 రూపాయలు, 12మంది విద్యార్థులు మెడల్స్ మెరిట్ సర్టిఫికెట్లు 15మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్లు సాధించారు. ఈసంధర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇలాంటి టాలెంట్‌టెస్టులో మరింత ప్రతిభను కనబరచి మీసత్తా చాటాలని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అనిల్‌కుమార్, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, డీన్ బ్రహ్మయ్య, సిబ్యాచ్‌ఇంచార్జ్ శివయ్య ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## బిఎల్‌వోలు నూతన ఓటర్లకు ఓటరు కార్డులు ఇవ్వాలి: తహసీల్దార్



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో నూతనంగా ఓటు కోసం నమోదు చేసుకున్న వారికి ఈ నెల 25న ఓటర్ కార్డు అందించాలని తహసిల్దార్ సుజన్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన తహసిల్దార్ కార్యాలయంలో బి.ఎల్.ఓలకు ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఆరోజు ప్రతి బి ఎల్. ఓ పోలింగ్ బూత్‌లో అందుబాటులో ఉండి ఓటర్లతో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. మండల కేంద్రంలో సీనియర్ సిటిజన్ ఓటర్లను సన్మానించనున్నట్లు ఆయన తెలిపారు.

# ఎయిర్‌పోర్టు స్థలాన్ని పరిశీలించిన కేంద్ర బృందం

## త్వరలోనే ఎయిర్ పోర్ట్‌ను నిర్మిస్తాం: ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ వెల్లడి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆలూరు, అల్లూరు గ్రామ పరిధిలోని భూములలో ఎయిర్ పోర్టు నిర్మాణానికి స్థలం అనుకూలంగా ఉందా లేదా అనే అంశాలు పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరుగుతుందని ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా కేంద్రం సభ్యులు తెలిపారు. బుధవారం కొత్తపట్నం మండలంలోని ఆలూరు, అల్లూరు గ్రామాలలో సర్వే నెంబర్ 6061, 839, 841, 850 భూములలో సుమారు 657 ఎకరాల భూమిని ఏర్పాటుకు అనుకూలంగా ఉందని స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కేంద్ర బృందంతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఎంపి మాగుంట మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎయిర్‌పోర్టు నిర్మాణం జరుగుతుందని హామీ ఇచ్చారు. దీంతో పాటు నల్లవాగు, వాన్‌పిక్ భూములు కూడా అవసరమైతే తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ భూమి ఎయిర్ పోర్టుకు అనుకూలంగా ఉంటదా లేదా అనేది పరిశీలించి కేంద్ర ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా సెంట్రల్ టీం సభ్యులు జెజిఎం ఏఎస్ఎన్ మూర్తి, పర్వీందు తివారి, డిజిఎం ఆర్కిటెక్చర్, ఏ.ఎం.అమ్మన్, ఏజీఎం అరుణ్‌కుమార్, ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీప్రసన్న, తహసీల్దార్ మధుసూదన్‌రావు, డిటి సర్వేయర్ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.













## జేజి కండ్రికలో 'పొలం పిలుస్తుంది'



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: వ్యవసాయ అనుబంధ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని ఎడ్లూరు పాడు గ్రామంలో గ్రామాల్లో మండల వ్యవసాయ శాఖ అధికారి యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతుల ను ఉద్దేశించిన మాట్లాడుతూ కందికాయ దశలో ఉన్నం దున ఈ దశలో వచ్చే సెనగ వచ్చే పురుగు మర్యాద మచ్చల పురుగు కాయ ఈగ వల్ల నా రైతులకు కలుగు పంట నష్టం గురించి రైతులకు వివరించడం జరిగిందన్నారు. ఈ సీజన్‌లో పంటవేసిన రైతులందరూ రైతు సేవా కేంద్రంలో పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఇవ్వండి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణధికారి శ్రీరేఖ, గ్రామ వ్యవసాయ నాయకులు వేగమాంబ పాల్గొన్నారు.

## నెన్నూరుపాడు, గుర్రపడియ గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'




కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని నెన్నూరుపాడు, గుర్రపడియ గ్రామాల నందు బుధవారం మండల వ్యవసాయాధికారి డి.విజయకుమార్ అధ్యక్షతన పొలంపిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులతో కలిసి క్షేత్ర స్థాయిలో రబీ సీజన్‌లో వేసినటువంటి కంది, వరి పంటలను పరిశీలించడం జరిగినది. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ సీజన్‌లో వేసినటువంటి కంది పంటను పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు. పంట భీమాకు సంబంధించి భీమా చెల్లించి పంట నమోదు పూర్తి చేసుకున్న రైతులు తప్పనిసరిగా గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద ఈ-కెవైసి పూర్తి చేసుకోవాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు జ్యోత్స్న, వెంకట్రావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పంటల్లో సమగ్ర సస్యరక్షణ చర్యలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పంటల్లో తెగుళ్ల నివారణకు అధికదిగుబడికి రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని దర్శిగుంట్ల, ఏ.కొత్త పల్లి గ్రామాల్లో వ్యవసాయ సిబ్బంది పర్యటించారు. ఈ సందర్భంగా వరి, కంది పంటలను అదేవిధంగా వరి నాటు విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామాల్లో రైతులతో సమావేశం నిర్వహించి రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని అదేవిధంగా తెగుళ్ల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పంటల్లో రసాయనిక ఎరువులతో సేంద్రీయ జీవన ఎరువులు ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ సంపత్ కుమార్, ఎఇఓ పావలి శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## టిఐఎస్ పొందుపరచని ఉపాధ్యాయులపై చర్యలు

**- పురుషోత్తం శ్రీరామ్**



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పరిధిలోని ఉపాధ్యాయులు టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టం అప్డేట్ చేసుకోవాల్సి ఉన్నది కావున బుధవారం వరకు కూడా అప్డేట్ చేసుకొని ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు ప్రారంభించామని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం తెలిపారు.

# గ్రాంథికమ్ము నెత్తిన పిడుగు గిడుగు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: వ్యవహారిక భాషా పితామహులు గిడుగు వెంకట రామమూర్తి అని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అభివర్ణించారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన గిడుగు 85వ వర్ధంతి సభకు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. ఎవరు ఎన్ని విధాలుగా వేధించినా గిడుగు రామ్మూర్తి పాఠ్య పుస్తకాలలో గ్రాంధిక భాషకు బదులు వ్యవహారిక భాషను ప్రవేశపెట్టటానికి ఎనలేని కృషి చేశారన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రజా కవి వైద్య విద్వాన్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గిడుగు లిపిలేని సవర భాషకు కూడా లిపిని కనుగొన్నారన్నారు. సవర- ఇంగ్లీషు భాషా నిఘంటువును కూడా రూపొందించారన్నారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ గిడుగు బహుభాషా కోవిదులని అన్నారు. వారు గొప్ప సంఘసంస్కర్త హేతువాది అని కూడా తెలియజేశారు. గిడుగు జయంతి అయిన ఆగస్టు 29వ తేదీ తెలుగు భాషా దినోత్సవం గా ప్రకటించబడినదని అన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ గిడుగు చేసిన కృషికి రావు బహదూర్, కైజర్-ఇ-హింద్, కళాప్రపూర్ణ, ది లిట్ వంటి బిరుదులు ప్రదానం చేయబడ్డాయన్నారు. ఈ సభలో ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కాళిదాసు తదితరులు గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# డాక్టర్ వెంగయ్యకు యుటిఎఫ్ నాయకుల సన్మానం



సి.ఎస్పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య) ఇటీవల అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం న్యాయకళాశాలలో న్యాయవిభాగంలో పిహెచ్‌డి డాక్టరేట్ సాధించిన సందర్భంగా బుధవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(యుటీఫ్)మండల నాయకులు ఉపాధ్యాయులు డాక్టర్ వెంగయ్యను ఘనంగా శాలువాతో ఘనంగా సత్కరించి డైరీ, క్యాలెండర్ అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రానున్న రోజుల్లో డాక్టర్ వెంగయ్య మరింత ఉన్నతస్థాయిలో రాణించి ఉన్నత పదవులు పొంది సమాజానికి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని విద్యారంగ అభివృద్ధికి పాఠశాలల అభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. అదేవిధంగా మండలంలోని ఏ.కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల ఆధ్వర్యంలో పంచాయతీ టిడిపి నాయకులు డాక్టరేట్ సాధించిన వెంగ య్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సన్మా న గ్రహీత, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మన బోయిన వెంగయ్య, మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, ఏ.రామకృష్ణంరాజు, యుటీఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

# శనగపంటలో పచ్చపురుగు నివారణ చర్యలు చేపట్టాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: శనగ పంటలో శనగ పచ్చ పురుగు నివారణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. నాగులపాడు, వేలమూరిపాడు గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రబీ లో సాగు చేసిన శనగ పంట ప్రస్తుతం పూత మరియు పిందె దశ లో ఉన్నందున కాయ తొలుచు పురుగు అక్కడక్కడ గమనించడం జరిగిందని నివారణ కొరకు ఇమామెక్టిన్ బెంజోఏట్ పురుగుమందుల లీటర్ నీటికి 0.5 గ్రాములు కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. పైరు బెట్టకు వచ్చిన ఎడల దీనిలో 13.0.45 (మల్టీ కే) కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు.త్వరలో ప్రతి రైతుకి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయబోతున్నట్లు వారి గుర్తింపు సంఖ్య ద్వారానే అన్నీ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు అనూష, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫాం, దుస్తులు పంపిణీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘం పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న వారికి బుధవారం పురపాలక సంఘ కార్యాలయం లో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి చేతుల మీదుగా యూనిఫామ్ దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ప్రత్యేకంగా యూనిఫాం తో పాటు, సబ్బులు, కొబ్బరి నూనె తదితర వస్తువులను ఉచితంగా అందిస్తుందని పేర్కొన్నారు. పారిశుద్ధ్య పనుల్లో కార్మికుల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని శానిటేషన్ వస్తువులను కూడా అందించటం జరుగుతుందన్నారు. పరిశుభ్రత లేని ఆరోగ్యాన్ని కాపాడతాయి కాబట్టి కార్మికులు విధులు పట్ల నిబద్ధతతో పనులు నిర్వర్తించి ప్రజా ఆరోగ్యాలను కాపాడాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో శానిటరీ ఇన్స్పెక్టర్లు సి.హెచ్ కరుణ, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# చక్రాయపాలెంలో ఉచిత పశువైద్య శిబిరం



అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని చక్రాయ పాలెం గ్రామ పంచాయతి నందు ఉచితంగా పశు వైద్య ఆరోగ్య శిభిరం బుధవారం నిర్వహించారు. బొమ్మనంపాడు పశు వైద్యశాల వైద్యులు ఈ.అశోక్ పాల్గొని గర్భ కోశ వ్యాధులు, తిరగ కట్టడం, యదకు రాకపోవడం, గర్భం కు సంబందించిన సమస్యలన్నింటిని చుడటం జరిగినది. దూడలకు నులి పురుగుల మందును మరియు గోమార్లు , పేలు, పిడుదుల కు మందులు ఇచ్చారు .దీనితో పాటు అన్ని రక్త పరీక్షలు మరియు పేడ పరీక్షలు చేసి నివారణకు తగిన మందులు ఇవ్వడం జరిగినది. గొర్రెలు మరియు మేకలకు నట్టల మందులు వేశారు. ఈ శిభిరానికి సహాయ సంచాలకులు డా.యం.మోహన్ రావు ముఖ్య అతిధిగా పాల్గొని శిబిరంలో జరుగుతున్నా వివిధ పశు ఆరోగ్య సమస్యలకు సంబంధిన చికిత్సను అందించి పశు పోషకులకు పలు సూచనలు చేశారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా: వరికూటి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గా వేమూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు ను వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అధికారకంగా ఇటీవల నియమించింది.తనపై నమ్మకంతో రాష్ట్ర అధికార ప్రతినిధి బాధ్యతను అప్పగించిన మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తన నియమకానికి సహకరించిన వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ని బుధవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి దుశ్యాలువాలతో సత్కరించి పులబొకె అందించి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర అధికార ప్రతినిధి బాధ్యతను అప్ప గించిన మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగ న్మోహన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ తనపై ఉంచిన బాధ్యత ను సక్రమంగా నిర్వర్తించి పార్టీ పటిష్టత కు కృషి చేస్తానని అశోక్ బాబు పేర్కొన్నారు.

## రైల్వే గేట్ సమస్యను పరిష్కరించండి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామం వద్ద ఉన్న రైల్వే గేటు వలన గ్రామ ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని భట్టిప్రోలు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.గతంలో తమ పంట పొలాలకు వెళ్లేందుకు కేవలం ఒక కిలోమీటర్లు దూరం ప్రయాణిస్తే సరిపోయేదని కానీ నేడు ఈ రహదారి ఏర్పడిన అనంతరం రైల్వే గేటును మూసి వేయడం వలన సుమారు 6 నుంచి 8 కిలోమీటర్ల దూ రం ప్రయాణించవలసి వస్తుందని ఆవే దన వ్యక్తం చేశారు.ఈ సమస్యను పరి ష్కరిం చాలని రైతులు విజ్ఞప్తి చేశా రు.ఈ కార్యక్రమంలో రైతులకు అండగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, మండల పార్టీ అధ్యక్షులు వాకా శేషుబాబు పాల్గొన్నారు.

## ప్రతి గృహం జియో ట్యాగింగ్ కలిగి ఉండాలి : కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: గృహాల సర్వేలో మిగిలిపోయిన వారంతా సచివాలయాలలో తక్షణమే తమ పేర్లు నమోదు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి గృహం జియోట్యాగ్ చేపించుకోవాలని ఆయన సూచించారు. ఆధార్ కార్డులు లేని వారు తక్షణమే ఆధార్ నమోదు కేంద్రాలకు వెళ్లి నమోదు చేయించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలని వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ నగర సమితి ఆధ్వర్యంలోసే కె.వెంకటేశ్వ ర్లుని కలసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎస్సీ స్పందిస్తూ ప్రధానంగా ఎస్కో అకౌంట్ ద్వారా జీతాలు అందించేలా చర్యలు తీసుకుంటామని ఈపీఎఫ్ ఈఎస్ఐ సక్రమం గాకట్టే విధంగా కాంట్రాక్టర్ల తోటి యూనియన్ నాయ కులతోటి మీటింగ్ చేయించి తమ పరిధిలోని సమస్య లు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వ డం జరిగింది. కార్యక్ర మంలో యూనియన్ నగర నాయ కులు శ్రీరామ్ శ్రీనివా సరావు, జిల్లా కార్యదర్శి కె.సిద్ద య్య, నాగార్జునరెడ్డి, దత్తు మాణికుమార్ పాల్గొన్నారు.

## ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా ఇమ్మానుయేలురాజు బాధ్యతలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాళ్లూరు ఇంచార్జ్ తహసీల్దార్‌గా డిప్యూటీ తాసిల్దార్ ఇమ్మానియేల్ రాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, సిబ్బం దితో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భ ంగా ఎంపీపీ మాట్లాడుతూ గత కొంతకాలంగా తహసి ల్దార్ కార్యక్రమంలో పనులు జరుగక ఇబ్బందులు పడు తన్నారన్నారు. ప్రజలకు, రైతులకు రెవెన్యూ సంబంధ సమస్యలు త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు. రైతు సమస్యలపై జాప్యం చెస్తే సిబ్బంది పనితీరుపై ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి దృష్టికి తీసుక వెళ్ళటం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో ఇంచార్జి తహసీల్దార్ ఐ.రాజు, పలు గ్రామాల రెవెన్యూ కార్యదర్శిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్నలో యాజమాన్య పద్ధతులు పాటించాలి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: జొన్న,మొక్కజొన్న పంటలలో రైతులు యాజమాన్య పద్ధతుల పాటించాలని బాపట్ల కృషి విజ్ఞాన కేంద్రం ఏ డి ఏ అక్తార్ హుస్సేన్ తెలిపారు.బుధవారం మండలంలోని చంపాడు, బూతు మల్లి గ్రామాల్లో పొలంబడి కార్యక్రమం నిర్వహిం చా రు.ఈ సందర్భంగా రైతులు జొన్న,మొక్కజొన్న పంటల్లో పాటించాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరిం చారు.రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించాల న్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సునీత,వ్యవసాయ శాఖ సిబ్బంది,రైతులు ఉన్నారు.

## నరసమ్మకు నివాళులర్పించిన తిరువీధుల



బాపట్ల, మేజర్‌న్యూస్: ఒంగోలు నంచారారెడ్డిపాలెం గ్రామంలోని గంధళ్ల శ్రీరాములు స్వగృహము లో తల్లి గంధళ్ల నరసమ్మ పెదకర్మ కార్యక్రమములో పాల్గొని నరసమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు విశ్రాంత డిఐజి వెంకటేశ్వర్లు, రిటైర్డ్ వార్డెన్ జంపని రాధాకృష్ణ, యానాది హక్కుల పోరాట సమితి ప్రెసిడెంట్ తిరువీధుల శంకర ప్రసాద్.

# అమిత్‌షా రాజీనామా డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ మహా పాదయాత్ర




ఒంగోలు, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ని అవమానించేలా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఒంగోలు బాపూజీ షాపింగ్ కాంప్లెక్స్ నుండి ఒంగోలు జిల్లా కలెక్టరేట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర జరిగింది. ఈ కార్యక్రమం ఒంగోలు ట్రంక్ రోడ్ మీదుగా కొనసాగింది. డీసీసీ అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్య క్షులు షేక్ సైదా మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు, ఆయన నిర్మి ంచిన రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల భారతీయులకు ప్రయోజనం కలిగింది. రాజ్యాంగంలో ఇచ్చిన మౌలిక హక్కు లు ప్రతి భారతీయుడి హక్కులను రక్షిస్తున్నాయి. అయితే, అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అంబేద్కర్ గారి గొప్పతనాన్ని అవమానించేవిగా ఉన్నాయి. అందుకే ఆయన వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గ సమన్వ యకర్త శ్రీపతి సతీష్, సంతనుతలపాడు అసెంబ్లీ నియోజ కవర్గ సమన్వయకర్త పాలపర్తి విజేష్ రాజ్ , అసంఘటిత కార్మికు లు, ఉద్యోగుల కాంగ్రెస్ అధ్యక్షుడు, దర్శి నియో జకవర్గ సమన్వయకర్త కైపు వెంకట కృష్ణారెడ్డి, జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ మన్నం ప్రసన్న రాజు, కాంగ్రెస్ నాయకులు షేక్ రసూల్, తుమ్మల సుబ్బారావు, గోరంట్ల కోటేశ్వర రావు, కాకర్ల పూడి వేణు, వస్తవాయి శ్రీనివాస రాజు, వెల్పుల వెంకటేశ్వర్లు, దాసరి రవి, నట్టే సుబ్బారావు, గురు బాబు, బొద్దు సతీష్, వెల్పుల రాజశేఖర్, కొమ్మూరి రమేష్ తదిత రులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు న్యాయం చేయడానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది.

# వ్యవహారిక భాషోద్యమ వైతాళికుడు గిడుగు



ఒంగోలు, మేజర్‌న్యూస్: వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడుగా ప్రసిద్ధి గాంచిన గొప్ప సాహితీవేత్త, సాహిత్య వ్యాసంగంలోనూ, నూతన విద్యా రంగంలోనూ, గ్రాంథిక భాషను వాడకుండా వ్యవహారిక భాషను వాడాలన్న మహెూద్యమానికి ప్రాణం పోసిన వాడు గిడుగు అని డా నాగభైరవ ఆదినారాయణ అన్నారు. బుధవారం ఉదయం స్థానిక జిల్లా గ్రంథాలయంలో ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి పంతులు 85వ వర్థంతి సభను ఘనంగా నిర్వహించారు. సభకు డా.నూనె అంకమ్మరావు అధ్యక్షత వహించారు. ఈసభకు ముఖ్య అతి థిగా ,వక్తగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, సంస్థ అధ్యక్షులు డా.నూనె అంకమ్మరావు, కార్యదర్శి కుర్రాప్రసాద్ బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి, నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయిలు మాట్లాడుతూ 'వ్యవహారిక భాష తల్లివలె నాకు ప్రేమ పాత్రం, ప్రాచీనాంధ్ర భాష మూలపుటమ్మ వలె నాకు పూజ్యురాలు' అని రామమూర్తి మాటల్ని ఉటంకించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గిడుగు వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత యువ కవయిత్రు లు బండా రు సునీత, యన్.నాంచారమ్మ, బాపట్ల రేఖ, యువకవి కందుల మధులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో మిడసల మల్లికార్జున రావు,డా.సంతవేలూరి కోటేశ్వ రరావు ,జిల్లా గ్రంథాలయ ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ పూర్వ చైర్ పర్సన్ చెరుకూరి భారతి, బొమ్మరిల్లు పి.రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈకార్యక్రమంలో నూకతోటి శరత్ బాబు, బీరం అరుణ, జర్నలిస్టు రాము శర్మ, ఓరుగంటి ప్రసాద్, విశ్రాంత సంయుక్త కలెక్టర్ పి.పేరయ్య,ధేనువకొండ సుబ్బా రావు, నర్సింగోలు శ్రీనివాస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి పాటుపడతా



అద్దంకి, మేజర్‌న్యూస్: బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి పాటుపడతానని సంఘం నూతన అధ్యక్షుడు శ్రీపతి రంగనాథాచార్యులు అన్నారు.సింగరకొండ అభయాంజనేయ స్వామి 99 అడుగుల విగ్రహం వద్ద కార్యాలయంలో బుధవారం సమావేశం జరిగింది. అద్దంకి సీమ బ్రాహ్మణ సేవా సంఘం నూతన అధ్యక్షుడిగా శ్రీపతి రంగనాథ చార్యులు చే సింగరకొండ దేవస్థానం పురోహితులు శ్రీ వంగల హరిశంకరావధాని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రంగనాథ ఆచార్యులు మాట్లాడుతూ బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ సందర్భంగా రంగనాథచార్యులు తన కార్యవర్గాన్ని ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా హనుమంతరావు, సహాధ్యక్షుడిగా వామరాజు వెంకటేశ్వరావు, ఉపాధ్యక్షులు పంచాఙ్గుల సత్యనా రాయణ, ఈదర వెంకట శివ ప్రసాద్, ప్రధా న కార్యదర్శిగా కారుమం చి వెంకటరమణ రావు, కోశాధికారి లక్కరాజు విశ్వ మోహన్, కోఆర్డినే టర్ గా పుట్టంరాజు సాయి, శ్రీ బాలాజీ లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అడ్హక్ కమిటీ కన్వీనర్ లక్కరాజు చంద్రశేఖర్, స్వర్ణ సుబ్బారావు, స్వర్ణ అన్నపూర్ణ, పలువురు బ్రాహ్మణ పెద్దల పాల్గొన్నారు.

## కిరణ్ మరణం పార్టీకి తీరనిలోటు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు ఎర్ర కిరణ్ ఈనెల 8వ తేదీన గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో మంగళవారం కే.బిట్రగుంట గ్రామంలో దశాదిశా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు మాజీ జడ్పిటిసి సభ్యులు దామచర్ల పూర్ణచంద్రరావు కిరణ్ చిత్రపటాన్ని పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ఎప్పుడు నవ్వుతూ నవ్విస్తూ మాట్లాడే వ్యక్తి ఇప్పుడు మన మధ్యలో లేకపోవడం చాలా బాధ గల విషయమని పార్టీకి తీరని లోటు లోపించిందని కిరణ్ కుటుంబానికి అండగా ఉంటామని దామచర్ల పూర్ణచంద్రరావు భరోసా కల్పించారు. వీరి వెంట మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు పోకూరి శీను, కోనూరి సుబ్బారావు, మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ, కొమ్మలపాటి కృష్ణ, బత్తిన పూర్ణచంద్రరావు, ఆర్.నాగేశ్వరరావు, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నరాల సోమయ్య, సింగరాయకొండ టిడిపి యువ నాయకుడు షేక్ యస్దాని బాషా, రియాఖత్, పలువురు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## నేడు లోకేష్ పుట్టినరోజు వేడుకలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు 42వ పుట్టినరోజు సందర్భంగా తాళ్ళూరులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మండల తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు అందరు పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని తాళ్ళూరు టిడిపి నాయ కులు, బూత్ కన్వీనర్లు, మహిళలు కార్యకర్తలు, అభి మానులు పాల్గొనాలని మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, గొల్లపూడి వేణుబాబు తెలిపారు.

## మిరప పంటలో తెగుళ్లపై అవగాహన పెంచుకోవాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతపురం గ్రామంలోని మిరప పొలాలను సోమవా రం ఉద్యాన శాఖ అధికారి అంజలి బాయి పరిశీలించారు. మిరపపంటలో నల్లి, తమరాపురుగు, కాయ తొలుచు పురుగు, కొమ్మ ఎండు తెగులు ఎక్కు వగా ఉండటం గమనించడం జరిగిం దని వాటి నివారణకు తగు సలహాలు, సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకురాలు సుప్రజ, రైతులు పాల్గొన్నారు.

## సెగ్గంకు బీజేపీ పార్టీ పగ్గం పట్ల హర్షం



ఒంగోలు, మేజర్‌న్యూస్: సెగ్గం శ్రీనివా సరావు ప్రకాశంజిల్లా భారతీయ జనతా పార్టీ పగ్గం చేపట్టడం పట్ల భారతీయ జనతాపార్టీ రాష్ట్ర యస్సీ మోర్చా ఉపాధ్యక్షులు పేముల మోజీ, బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వీరభద్రాచారి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం బీజేపీ కార్యాలయంలో ఆయనను కలసి వారు అభినందించారు. అనంతరం మోజీ మాట్లాడుతూ నూతన అధ్యక్షుడు నాయ కత్వంలో జిల్లాలో పార్టీ మరింతగా బలో పేతం కాగలదని అన్నారు. వీరభ'ద్రాచా రి మాట్లాడుతూ ప్రజల్లో మోడీ నాయ కత్వంలో బీజేపీ పాలనలో ప్రగతి పథం లో దేశం, రాష్ట్రం ముందుకు పరుగులు తీస్తున్న తరుణంలో జిల్లాలో సెగ్గం శ్రీని వాసులు అందరి సహకారం తో పార్టీని నడిపిస్తారన్న విశ్వాసం ఉందన్నారు.

## పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగపరుచుకోవాలి

నిజాం పట్నం, మేజర్‌న్యూస్: అందరు రైతులు బహు వార్షిక పశుగ్రాస సాగును ఉపయోగించాలని వెటర్నరీ ఏడి నాంచా రయ్య రైతులకు సూచించారు. ఈ సందర్భంగా బుధవారం మండలంలోని పుల్ల మెరక గ్రామంలో పశు సమర్థక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడి మాట్లాడుతూ పె య్యి దూడల వీర్యం అందరికీ అందుబాటులో ఉన్నా యన్నారు. అందరూ ఉపయోగిం చుకో వాలని ఆయన తెలియజేశారు. ఈ గ్రామంలో ఇద్దరు రైతులు మినీ గోకు లాన్ని నిర్మించుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో 66 మంది రైతులు హాజరయ్యారు. 200 గేదలకు 44 దూడలకు పురుగుమందులు పంపిణీ చేశారు. మరియు నాలుగు గేదలకు గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పున్నయ్య శాస్త్రి, ఎంపీటీసీ జి. ?? రామారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దున్న సంగీతరావు, శ్రీ సత్య సాయి బాపట్ల వారు తరపున శ్రీనివాసరావు, స్థానిక పశు వైద్య అధికారిణి హేమ ప్రియ పాల్గొని ఈ సందర్భంగా 100 తైవాన్ జామ మొక్కలు అందించారు.